MEDICAL HEALTH SPECIAL

3 ఆంధ్రజ్యోతి మంగళవారం 25, 2007

# సంతానం లేని వారికి వరం టెస్ట్‌ట్యూబ్ విధానం

సంతానలేమితో సతమతమయ్యే దంపతులకు కృత్రిమ గర్భధారణ విధానాలలో ఒకటైన 'టెస్ట్‌ట్యూబ్' విధానం ఓ వరం. ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటి వరకు ఈ విధానం ద్వారా పది లక్షల మందికి పైగా పిల్లలు జన్మించారు. అయినా కృత్రిమ గర్భధారణపై ఇప్పటికీ మనకు ఎన్నో అపోహలున్నాయి. అవన్నీ అర్థరహితం... అవగాహనా లోపమే!

ఆరోగ్యవంతురాలైన మహిళ గర్భాశయంలోకి అండాన్ని ప్రవేశపెట్టి ఫలదీకరింపచేసే ఈ 'టెస్ట్‌ట్యూబ్ బేబీ' విధానం. శాస్త్రీయంగా దీనిని 'ఇన్‌విట్రో ఫెర్టిలైజేషన్' (ఐవీఎఫ్) అంటారు. మన దేశంలో ఈ విధానం 1986లో అమలులోకి వచ్చింది. చాలామంది వైద్య నిపుణులు ఈ టెస్ట్‌ట్యూబ్ విధానం ద్వారా ఇప్పటికి ఎంతో మంది దంపతులకు సంతాన భాగ్యం కలిగించారు.

## అవగాహనా లోపం

సాధారణంగా చాలా మంది పురుషులు సంతాన లేమికి కారణం తాము కాదని, భార్యలోనే ఏదో లోపం ఉందని, అందుకే సంతానం కలగడం లేదని భావిస్తారు. కానీ ఇది వాస్తవం కాదు. సంతాన లేమికి అనేక కారణాలు ఉంటాయి. దంపతులిద్దరిని పరీక్షిస్తేగాని ఎవరిది లోపమో చెప్పలేం. అనేక పురుషులలో ఉండే క్రోమో జోమ్ హార్మోన్ లోపమే సంతాన లేమికి ప్రధాన అవరోధం. ప్రతి రెండు వందల మందిలో ఒక పురుషుడు ఈ రకమైన లోపంతో బాధ పడుతున్నారు. అలాగే స్త్రీలు గర్భం ధరించక పోవడానికి ఎండోమెట్రియోసిస్ ప్రధాన కారణం. ఇక వ్యవసాయ రంగంలో పెరుగుతున్న కృత్రిమ ఎరువుల వినియోగం, అస్తవ్యస్తమైన లోపాలతోపాటు పలు ఇతర అంశాలు కూడా సంతాన లేమికి కారణమవుతున్నాయి.

## కొన్ని అపోహలు...

సహజసిద్ధంగా సంతానం పొందలేని దంపతులు ఎందరో 'టెస్ట్‌ట్యూబ్' విధానంలో సంతానం పొందగలిగారు. అయితే ఈ విధానంపై నేటికీ చాలామందిలో అపోహలు ఉన్నాయి. టెస్ట్‌ట్యూబ్ విధానంలో పరాయి పురుషుల వీర్యాన్ని వాడుతారన్న అపోహ ప్రచారంలో ఉంది. కానీ ఇది నిజం కాదు. నిజానికి సంతానలేమికి కారణమయ్యే మార్గాలను అధిగమించేందుకు టెస్ట్‌ట్యూబ్ విధానం ఎంతో ఉపకరిస్తుంది. కొన్ని సందర్భాల్లో టెస్ట్‌ట్యూబ్ విధానం ద్వారా మొదటిసారి సంతానం పొందిన దంపతులు రెండో విడత సహజమైన విధానంలో పొందే అవకాశమూ ఉంది. అలాగే ఒక కాలంలో ఇద్దరు, ముగ్గురు టెస్ట్‌ట్యూబ్ బేబీ(కవల)లకు జన్మనిచ్చిన తల్లులు కూడా ఉన్నారు.

## ఖరీదైన చికిత్సా?

టెస్ట్‌ట్యూబ్ బే[illegible]నం అమలులోకి వచ్చి 28 సంవత్సరాలు అవుతున్నా నేటికీ ఇది కాస్త ఖరీదైన చికిత్సగా చెప్పాలి. దీని ఖర్చు ఇప్పటికే బాగా తగ్గింది. ఇది మరింత తగ్గే అవకాశం ఉంది. కాలాతీతం అయ్యే వరకు వేచి ఉండకుండా ముందుగా వైద్యులను సంప్రదిస్తే తక్కువ ఖర్చుతో సంతానం కలిగే అవకాశం ఉంటుంది. టెస్ట్‌ట్యూబ్(ఐవీఎఫ్) విధానంలో కచ్చితంగా పిల్లలు పుడతారని చెప్పలేం. ఎందుకంటే పేషెంట్ ఎంచుకునే వైద్య విధానంపై సక్సెస్ రేటు ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు హార్మోనల్ మానిప్యులేషన్ అండ్ ఒవలేషన్ ఇండక్షన్ విత్ టైమ్డ్ ఇంటర్‌కోర్స్ విధానంలో 60 శాతం సంతానసాఫల్యం కలుగుతుంది. దంపతుల్లో ఉన్న లోపాన్ని బట్టి చికిత్స చేయాల్సి ఉంటుంది. అలాగే చికిత్స విధానాన్ని బట్టి సక్సెస్ రేటు ఆధారపడి ఉంటుంది.



డాక్టర్ రోయా రొహాటి

- డాక్టర్ రోయా రొహాటి
సెంటర్ ఫర్ ఫెర్టిలిటీ మేనేజ్‌మెంట్,
బంజారాహిల్స్,
హైదరాబాద్